# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 21 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## జాతీయస్థాయి పెయింటింగ్ కాంపిటేషన్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం



2



ప్రమాదంలో చనిపోయిన వానరానికి

# అంత్యక్రియలు

## మానవత్వాన్ని చాటుకున్న ప్రవీణ్



2

సంక్షేమ పథకాలపై అనేక

# సందేహాలు

- గ్రామసభలలో సమస్యల పరిష్కారం అయ్యేనా...
- నేటినుండి ఈనెల 24 వరకు గ్రామసభలు
- పథకాల విధివిధానాలు తేల్చి చెప్పలేకపోతున్న అధికారులు...
- ప్రధానమైన సమస్య నూతన రేషన్‌కార్డుల జారీ...?

**కోదాడ, జనవరి 20 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం తాము అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకునేందుకు శరవేగంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. ఈ తరుణంలో ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు కొనసాగుతుంది. మహిళలకు ఉచిత బస్సు, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంట్, రైతు రుణమాఫీ అమలు చేసి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకుంది. ఇదే క్రమంలో మరో నాలుగు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టేందుకు

మిగతా2లో

# ప్రజలపై చల్లని దీవెనలు ఉండాలి

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చించేల్‌పేట్‌లో కన్నుల పండుగగా "ఊరడమ్మ" జాతర



**చేవెళ్ల, జనవరి 20(నినాదం న్యూస్):** అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గం నవాబ్ పేట్ మండలం చించేల్ పేట్ ఎమ్మెల్యే కాలే యాదయ్య స్వగ్రామం గ్రామంలో అంగరంగ వైభవంగా ఊరడమ్మ బోనాల పండుగ మహోత్సవం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో

మిగతా2లో

# నేటినుండి గ్రామ సభలు

## ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సభలపై దిశానిర్దేశం



**భీమదేవరపల్లి జనవరి 20 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో సోమవారం గ్రామసభల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు అర్హుల జాబితాలు ప్రకటించి అభిప్రాయాలు స్వీకరించనున్నారు. 21న భీమదేవరపల్లి, బొల్లోనిపల్లి, గాంధీనగర్, కొప్పుర్, కొత్తకొండ, రాంనగర్, రసూల్ పల్లి, 22న చంటయ్యపల్లి, ధర్మారం, గట్లనర్సింగపూర్, కొత్తపల్లి, మణిక్యాపూర్, ముల్కనూర్, రంగయ్యపల్లి, 23న మల్లారం, ముస్తఫాపూర్, ముత్తారం, వంగర, రత్నగిరి, వీర్లగడ్డ తండా, విశ్వనాథ కాలనీ, 24న ఎర్రబెల్లి, గొల్లపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం, తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంఈఓ సునీత రాణి, వ్యవసాయ అధికారి పద్మ, సిడిపిఓ స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి పెయింటింగ్ కాంపిటేషన్లో నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్):** గ్రీన్ వరల్డ్ పెయింటింగ్ కాం పిటేషన్ లో ఆర్మూర్ నారారుణ విద్యార్థులు జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో తమ అత్యున్నత ప్రతిభను కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ రజనీ కుమారి తెలిపారు . తొమ్మిదవ తరగతికి చెందిన వి.అస్మి, రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతితో పాటు నగదు బహుమతితో పాటు 2000, రిషిక రాష్ట్రస్థాయిలో 4వ బహుమతితో, జాతీయ స్థాయిలో రెండవ బహుమతి 4 వేల నగదు గెలుచుకున్నారని తెలిపారు.నారాయణ విద్యార్థులు చదువుతోపాటు అన్నీ రంగాలలో ముందుంటారని, తెలంగాణ రాష్ట్ర జిఎం గోపాల్ రెడ్డి , డీ జి ఎం రమణ రెడ్డి , ఏజిఎం శివాజీ, కోఆర్డినేటర్ నరేష్ అభినందించారు.

## ప్రమాదంలో చనిపోయిన వానరానికి అంత్యక్రియలు

- మానవత్వాన్ని చాటుకున్న ప్రవీణ్



**కొడంగల్ జనవరి 20 (నినాదం న్యూస్):**
హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై కొడంగల్ లో ఓ వాహనం ఢీకొనడంతో దురదృష్టవశాత్తు ఓ వానరం మృతి చెందింది. మృతిచెందిన వానరాన్ని అక్కడే తిరుగుతున్న ఊరకుక్కలు పీక్కుతినడానికి ప్రయత్నిస్తుండగా అటుగా వెళ్తున్న అమ్మనాన్నఫౌండేషన్ నిర్వహకులు ప్రవీణ్ వింతపరిస్థితిని గమనించి వానర శవాన్ని కుక్కల భారినుండి తప్పించి అంత్యక్రియలు నిర్వహించి, తన మానవత్వాన్ని చాటుకున్నారు. సాటి మనిషి ఇబ్బందులలో ఉంటే చూసిచూడనట్లుగా వ్యవహరించే నేటి సమాజంలో వానర శవాన్ని కుక్కలు పీక్కుతినడాన్ని సహించక అంత్యక్రియలు నిర్వహించడమంటే గొప్ప మాటే అని చెప్పుకోవచ్చు. మానవత్వం బతికే ఉందని చెప్పుకోడానికి ఇదొక సాక్షాత్కారం అనడంలో సందేహమే లేదు.

## ప్రజలపై చల్లని దీవెనలు ఉండాలి

**(మొదటిపేజీ తరువాయి..)**
కాలే యాదయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ప్రజలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి, గ్రామ దేవతకు నైవేద్యాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపైన ఉండాలని, ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు భక్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలపై అనేక సందేహాలు..

**(మొదటిపేజీ తరువాయి..)**
రంగం సిద్ధం చేసింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి ప్రభుత్వం అర్హులైన జాబితాను సిద్ధం చేస్తుంది. ప్రభుత్వ అనుకున్నా లక్ష్యంతో ముందుకు వెళుతున్న అధికారుల అలసత్వం కారణంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. నూతన రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా కులగనణ సర్వే ఆధారంగా ప్రామాణికంగా తీసుకుంటుందని ఒక లిస్ట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఆ లిస్టు ఎలా ఫార్వర్డ్ అయిందో తెలియదు కానీ గ్రామీణ ప్రాంతాలలో ఆ లిస్ట్ పై పెద్ద చర్చ జరిగింది. కులగనణ సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని వారి జాబితా అంటూ చెప్పడంతో లిస్టులో పేరులేని అర్హులు కూడా ఒకింత ఆందోళనకు గురయ్యారు. దీంతో ప్రభుత్వ పెద్దలు రంగములోకి దిగారు. స్వయంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆ లిస్టుతో ఎటువంటి సంబంధం ఉండదు అంటూ ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గ్రామీణ ప్రజలలో నెలకొన్న ఆందోళనలకు తెరపడింది. మరొక ముఖ్యమైన పథకం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా... సంవత్సరానికి ?12 వేల రూపాయలను ప్రభుత్వం నేరుగా ఎకౌంట్లో వేసేందుకు సిద్ధమైంది. ఉపాధి హామీ పనిచేసిన కుటుంబం, భూమిలేని కుటుంబాలను ఈ పథకానికి అర్హులను చేశారు. అయితే ఉపాధి హామీ పని గత ఏడాది 20 రోజులైనా చేసి ఉంటేనే వారిని పరిగణలోకి తీసుకుంటున్నారు. దీంతో భూమిలేని నిరుపేదలు ఉన్నప్పటికీ ఉపాధి హామీ పనిచేయని వారు చాలామంది అర్హులు ఈ పథకానికి దూరమవుతున్నారు. ఇక్కడ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పీల్ అసిస్టెంట్ల నిర్వాకం కారణంగా అనేకమంది ఈ పథకానికి నోచుకోవటం లేదు. కారణం ఏమిటంటే ఉపాధి హామీ పని చేసే క్రమంలో వారికి పని కల్పించకుండా కొన్ని గ్రూపులకు మాత్రమే గ్రామీణ ప్రాంతాలలో పని కల్పించారు. ఒక గ్రూప్ ఒక వారం పని పెడితే మల్ల తిరిగి ఆ గ్రూప్ కి పని చాలా వారాలు గడిచిన తర్వాత రావడంతో అనేకమంది 20 రోజుల పని పూర్తికాని వాళ్లు చాలామంది ఉన్నారు. దీంతో సెంటు భూమి లేని వారు ఈ పథకానికి అర్హులు కావడంతో వారు ఒక్కింత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో ముఖ్యమైన పథకం రైతు భరోసా పథకం కింద, రైతులు ఎకరాకు ? 12,000 వార్షిక ఆర్థిక సహాయాన్ని అందుకుంటారు, ఇది BRS ప్రభుత్వం సమయంలో రైతు బంధు పథకం కింద అందించిన దాని కంటే ? 2,000 ఎక్కువ. విత్తనాలు మరియు ఎరువుల కొనుగోలు కోసం నేరుగా నగదు ప్రయోజనం ద్వారా రైతులకు పెట్టుబడి మద్దతును అందించడానికి ఈ పథకం రూపొందించబడింది. మరో అత్యంత ముఖ్యమైన పథకం ఇందిరమ్మ ఇండ్ల పథకం. ఈ పథకంలో భాగంగా అర్హులైన వారి యొక్క సర్వేని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పూర్తి చేశారు. సొంత జాగా ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని ప్రభుత్వం చెబుతున్న నేపథ్యంలో చాలా గ్రామీణ ప్రాంతాలలో సొంత భూమిలేని వారు కూడా ఉన్నారు. కానీ ప్రభుత్వం.... భూమి ఉంటేనే వర్తిస్తుందని చెబుతున్న నేపథ్యంలో చాలామంది ఈ పథకానికి దూరమవుతున్నారు. కొన్ని ఉమ్మడి కుటుంబాలలో తల్లిదండ్రుల పేరు మీదనే భూమి ఉండడంతో వారి కుమారులకు వివాహాలయి వేరువేరుగా ఉంటున నేపథ్యంలో, ఈ పథకం వర్తిస్తుందా లేదా అనేది అర్థం కాని పరిస్థితి. ఇలాంటి అనేక ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్న నేపథ్యంలో నేటి నుంచి ఈనెల 24 వ తారీకు వరకు ఏర్పాటు చేస్తున్న గ్రామసభలలో సమస్యలు పరిష్కారం అవుతాయా లేదా అనేది వేచి చూడాలి....

# దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్దే లక్ష్యంగా పనిచేసాం





- పురపాలక చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ

**కుత్బుల్లాపూర్, జనవరి 20 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ కార్యాలయంలో పురపాలక చైర్-పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ అధ్యక్షతన కౌన్సిల్ చివరి సాధారణ సర్వ సభ సమావేశంను కౌన్సిల్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ దుండిగల్ మున్సిపల్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశామన్నారు. దుండిగల్ మునిసిపల్ ప్రాంతాన్ని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు, ఏమ్మెల్యే కేపీ వివేకానంద, కౌన్సిల్ సభ్యుల సమన్వయ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని మరింత అభివృద్ధి చెయ్యాల్సి ఉందన్నారు. మున్సిపల్ అభివృద్ధిలో హితోజికంగా కృషి చేశామని మరోసారి ప్రజల ఆశీర్వాదంతో తప్పకుండా ముందుకు సాగుతామన్నారు. అనంతరం సభ్యులందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మారావు, ఎమార్వో మతీన్, కమీషనర్ కల్వకుంట్ల సత్యనారాయణ, కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, కుంటి అరుణ నాగరాజు, అమరం గోపాల్ రెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, బొంగునూరి రమాదేవి, రాము గౌడ్, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, బొంగునూరి నవిత సీనివాస్ రెడ్డి, శివానురి నవనీత మల్లేష్, ఎల్లుగారి సత్యనారాయణ, భారత్ కుమార్, పీసరి బాలమని క్రిష్ణ రెడ్డి, మౌనిక విష్ణు వర్ధన్ రెడ్డి, బెంబడి వనితా బుచ్చిరెడ్డి, మాదాస్ వెంకటేష్, అర్కల అనంత స్వామి ముదిరాజ్, కొర్ర శంకర్ నాయక్, జోస్విన్ సుధాకర్ రెడ్డి, ఏ.ఈ.సురేందర్ నాయక్, మేనేజర్, ఆర్.వో. ప్రభాకర్, మునిసిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, తదితర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యంతోనే ప్రమాదాలు

**- విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి**
**- భద్రతా నియమాలు పాటించడం అందరి బాధ్యత**
**- రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క**



ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్): నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఆమె హెల్మెంట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడకుండా ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయాలలో విలువైన నిండు ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా అతివేగంగా వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటివి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ఎదుటివారి వల్ల ప్రమాదాలకు గురైన సందర్భాలలోనూ హెల్మెట్ ప్రాణాపాయ స్థితి నుండి కాపాడుతుందని గుర్తు చేశారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్న ఎవరికి వారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలను నిలువరించేందుకు ప్రతిఒక్కరు బాధ్యతాయుతంగా వాహనాలు నడుపుతూ, తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో నెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, డిఎస్పి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదివితే విజయం మీదే



**కరీంనగర్, జనవరి 20(నినాదం న్యూస్ ):** ట్రస్మా ప్రజ్ఞ ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన పదవ తరగతి అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా ప్రజ్ఞ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు పదవ తరగతి పరీక్షలకు సమయం తక్కువ ఉన్నందున ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా శ్రద్ధగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యతోపాటు నైతిక విలువలను సామాజంపట్ల సేవా భావంతో ఉంటూ దేశం మనకేమిచ్చిందనే కాకుండా రేపు దేశానికి నేనేమి ఇవ్వాలి అనే విధంగా ఎదగాలని ఇప్పుడు ఒత్తిడిని జయించి విజయం సాధిస్తే భవిష్యత్తు మనదేనని ఆయన అన్నారు ప్రకృతి పట్ల ప్రజల పట్ల సమాజం పట్ల సేవా భావంతో ఉండాలని ఆయన పేర్కొన్నారు పదవ తరగతిలో వచ్చే మార్కులే ప్రతిదానికి కొలమానంగా తీసుకుంటారు కాబట్టి ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు.మరో ముఖ్య అతిథి శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్య నేర్చుకోవడమే కాదు విలువలతో కూడిన విద్యను అభ్యసించుడు అలవర్చుకోవాలని అన్నారు మంచి గుణగణాలు మంచి ప్రవర్తన సమాజం పట్ల సేవాభావంతో ఉంటే జీవితంలో రాణిస్తారని మనను ఇంకొకరు అన్వయించేలా మన ఎదగాలని అన్నారు విద్యార్థులు సమాజంలో సంస్కారం గౌరవంగా బ్రతికేలా ఉండాలని మనను కన్న తల్లిదండ్రులను తలవంపులు తెచ్చేలా ఉండకూడదని సమాజంలో తలెత్తి జీవించేలా చేయడమే వారికి మనమిచ్చే పెద్ద గిఫ్ట్ అని అన్నారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా తస్మా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ ఇల్లంతకుంట ముస్తాబాద్ ఎల్లారెడ్డిపేట వేములవాడ సంబంధించిన ట్రస్మా బాధ్యులు 1000 మంది పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం కాలమానిని ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్ ) :** తెలంగాణ వైద్య ఆరోగ్య ఉద్యోగుల నూతన సంవత్సర(2025) క్యాలెండర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ సోమవారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఉద్యోగులందరూ అంకితభావంతో పని చేస్తూ ,అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజారోగ్య సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే ప్రజలకు ఆరోగ్యం అందుబాటులో ఉండి ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని దీనికోసం ప్రతి ఒక్క యూనియన్ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఘనపూర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చిన తొందరగా పరిష్కరించాలని, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడాలని ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ ,అసోసియేట్ అధ్యక్షులు యాదమ్మ, ఉపాధ్యక్షులు బేబీ రాణి, ప్రవీణ్ రెడ్డి, రవి గౌడ్ ,సాల్మన్ రాజు, దేవేందర్, గంగమని ,విజయ, కమల, సిబ్బంది పాల్గొన్నారు.

## సీజన్ 8 ట్రోఫీ అందజేత



**సూర్యాపేట ప్రతినిధి జనవరి 20(నినాదం న్యూస్) :** కీర్తిశేషులు బూర జయమ్మ శ్రీరాములు జ్ఞాపకార్థం నిర్వహించిన సీజన్ 8 క్రికెట్ ట్రోఫీని సోమవారం వ్యాపారవేత్తలు నారాయణ, ప్రసాద్ , లక్ష్మణ్ విజేతలకు అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయ మని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని ఓటమిని క్రీడా స్ఫూర్తితో అంగీకరించాలని సూచించారు. అనంతరం గెలుపొందిన ఇరుజట్లకు శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి జనవరి 20 ( నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించి ఈనెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సోమవారం అధికారులతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సభలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ నోటీసు బోర్డులలో అర్హుల జాబితాను ప్రదర్శించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద జేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## స్కూల్ హెచ్ఎంపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి



**భీమదేవరపల్లి జనవరి 20 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ హైస్కూల్ హెడ్మాస్టర్ కంబలి రాములుపై దాడి చేసిన దుండగులను శిక్షించాలని భీమదేవరపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు నల్లబ్యాడ్జీలతో హాజరయ్యారు. భోజన విరామంలో నిరసన తెలిపారు. డిసెంబర్ 21న కొందరు పాఠశాలలోకి చొరబడి దాడికి చేసి నెల దాటిన దుండగులపై చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెడ్ మాస్టర్ భాగ్యలక్ష్మి, టీచర్లు శ్రీనివాస రెడ్డి, కె. శ్రీనివాస్, బి. అశోక్ కుమార్, ఎ.స్రవంతి, ఎం.డి. షహన,బి. ఉమ, ఎం.నవీన్ కుమార్, విజయలక్ష్మి, లలిత, జి.రూప, అనిత, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోల సంఘ కరీంనగర్ జిల్లా డైరీ 2025 ఆవిష్కరణ



**కరీంనగర్, జనవరి 20(నినాదం న్యూస్):** స్థానిక టీఎన్జీవోల సంఘ టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు ఆద్వర్యంలో ఉద్యోగుల స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంతో పాటు టీఎన్జీవోల సంఘం 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి ఐఎఎస్ గ అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ ప్రఫుల్ దేశాయి ఎసి ఎండోమెంట్స్ సుప్రీయా టీఎన్జీవోల కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ ఇతర రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ఆరంభించడం జరిగింది. అదేవిధంగా వేద పండితుల ఆశీర్వచనంతో డోలు సన్నాయి భాజాలతో డప్పు చప్పులతో ముఖ్య అతిధులను ఎదురుకోవడం జరిగింది అదేవిధంగా గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా 2025 డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలపై సానుకూలంగా స్పందించి తదనుగుణంగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ, ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి కార్యాచరణ రూపొందించి సరైన సమయంలో ప్రభుత్వాన్ని కోరి అట్టి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షులు కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, జిల్లా మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా డైరీ ఆవిష్కరణకు విచ్చేసినటువంటి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి టీఎన్జీవోల సంఘం జిల్లా నాయకులు పట్టణ సంఘం నాయకులు డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మరియు పెన్షన్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు కార్యక్రమంలో టీఎన్జీవోల రాష్ట్ర నాయకులు సత్యనారాయణ గౌడ్ వెంకటేశ్వర్లు కట్కూరి నాగుల నరసింహస్వామి శ్రీకాంత్ రాగి శ్రీనివాస్ హరికృష్ణ ప్రభాకర్ రెడ్డి జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ప్రసాద్ రెడ్డి టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ కార్యదర్శి సుమంత్ రావు రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తిమ్మాపూర్ అధ్యక్షులు ఓలు కిషన్ కార్యదర్శి నాగరాజు రామస్వామి శంకర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకురి శంకర్ కార్యదర్శి సత్యనారాయణ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నాగేందర్ కార్యదర్శి అమరేందర్ రేడ్డి కామ సతీష్ గిరిధర్ రావు శంకర్ మహిళ నాయకులు శారద సునీత హరిప్రియ లత సరిత పెన్షనర్ల సంఘం నాయకులు కేశవరెడ్డి గాజుల నరసయ్య ఎలదాసరి లింగయ్య రమేష్ గౌడ్ గోవిందపతి శ్రీనివాస పత్తేం శ్రీనివాస్ కరుణాకర్ కమలాకర్ అజయ్ నారాయణా పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని పేదలందరికీ వర్తింపజేయాలి



**ఖమ్మం:-జనవరి-20(నినాదం న్యూస్ ):** ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలానికి చెందిన భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా వర్తింపజేయాలని సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నాడు సీపీఐ (ఎం) రఘునాధపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీజ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో వందలాదిమంది ప్రజలు ఈ పథకానికి దరఖాస్తులు చేసి ఉన్నారని వారన్నారు. కానీ పథకం అమలు తీరు వచ్చేసరికి నామమాత్రంగా లబ్ధిదారులందరీని కుదించినట్టుగా కనబడుతుందన్నారు. గ్రామంలో భూమిలేని పేదలు అనేకమంది ఉంటే కేవలం గ్రామానికి 10 నుంచి 20, 30 మందిని మాత్రమే లబ్ధిదారులుగా లిస్టు ప్రకటించారని వారు తెలియజేశారు. ఉపాధి హామీ పనితో సంబంధం లేకుండా భూమిలేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కూడా విలీనమైన గ్రామాల్లో నేటికీ వ్యవసాయ ఆధారిత ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉన్న వ్యవసాయ కూలీలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలన్నారు. ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్ నవీన్ రెడ్డి, నాయకులు షేక్ రహీం, అక్బర్, మైబు, షరీఫ్, యాకూబ్, లాల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్‌ను సృష్టించింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం



**కూకట్ పల్లి, జనవరి 20 (నినాదం న్యూస్) :** పేద, మధ్యతరగతి వారికి తక్కువ ధరకే వాయిదాల పద్ధతిలో ఇల్లు కేటాయించి రాష్ట్రంలో లక్షలాది మందికి సొంత ఇంటి కల నెరవేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. తాజాగా కూకట్ పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీరుపై ఆయన పై విధంగా స్పందించారు. నిబంధనలు అతిక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై చట్ట ప్రకారం ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుంటే కృష్ణారావుకు ఎలాంటి ఇబ్బంది వచ్చిందని ప్రశ్నించారు. 1969లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూకట్ పల్లి ప్రాంతంలో హౌసింగ్ బోర్డ్ ద్వారా 1300 ఎకరాలకు పైగా స్థలాన్ని సేకరించి 1979లో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి హయంలో భరత్ నగర్ నుండి మొదలుకొని కూకట్ పల్లి కాలనీలో నిర్మాణాలు ప్రారంభించిందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి హాయంలో ఒక ఒక్క నిర్మాణం సైతం నిర్మించలేదన్నారు. అంతేకాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాయంలో మలేషియన్ టౌన్షి పేరిట నిర్మించిన ఐజియం సంస్థకు 37 ఎకరాలు కేటాయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఆలయాలు, మసీదులు, చర్చీలకు ప్రభుత్వం అధికారికంగా స్థల కేటాయింపులు జరుపదని, హౌసింగ్ బోర్డ్ స్థలం ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారం డబ్బులు చెల్లిస్తే కేటాయించే అవకాశం ఉందన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఇంకా టిడిపి వాసన పోలేదని, టిడిపిలో గెలుపొంది బిఆర్ఎస్ లోకి వెళ్లి ఇంకా టిడిపి నాయకులతో దోస్తానా చేస్తున్న మీకు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతున్న ఎమ్మెల్యేలను రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం పక్కన పెట్టి, దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి గెలవాలని సవాలు విసిరారు. ఇప్పటికే రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కొన ఊపిరితో ఉందని అందుకే కృష్ణారావు మతి భ్రమించి కాంగ్రెస్ ప్రభుత్వం పై పరుష పదజాలంతో మాట్లాడుతున్నారని, ఇది ఆయన దివాళకోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు.

# హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ పరిశీలన



**మహాముత్తారం, జనవరి 20(నినాదం న్యూస్):** మహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామంలోని హెల్త్ అండ్ వెల్ నెస్ సెంటర్ ను జాతీయ నాణ్యత ప్రమాణాల బృందం సోమవారం పరిశీలించారు .బృందం సభ్యులు డాక్టర్ ఆనంది సత్యకుమార్ , డాక్టర్ కిరణ్ పాటిల్ సెంటర్ పరిసరాలను, రికార్డులను పరిశీలించి, వైద్యసేవల అంశాలను అడిగి తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓం డాక్టర్ మధుసూదన్, జిల్లా ప్రొగ్రమింగ్ అధికారులు డా,శ్రీదేవి, డా. ఉమాదేవి, ప్రమోద్ , స్థానిక వైద్యులు సందీప్ ,క్వాలిటీ మేనేజర్ శరత్ , డీపీఓ చిరంజీవి, డీడీఎం మధుబాబు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ జ్యోతి తో పాటు ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

# మృతిచెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**చౌటుప్పల్ జనవరి 20(నినాదం న్యూస్) :** చౌటుప్పల్ మండలం పీపల్ పహడు గ్రామంలో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందిన పెరికేటి వరుణ్ కుటుంబాన్ని బి.ఆర్.స్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో పరామర్శించి పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో సేకరించిన ఆర్థిక సాయాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండ యాదయ్య దోసపాటి అశోక్ మెట్టు మహేశ్వర్ రెడ్డి బత్తుల మల్లేష్ గౌడ్ సిల్వర్ నరేష్ తాళ రమేష్ అశోక్ రెడ్డి. సిరిగుళ్ల నవీన్. రోషణ గారి ఎలేషా. రోషన్ గారి యాదయ్య ఎర్ర శంకరయ్య. పాల్గొన్నారు.

# విజ్ఞాన విహార యాత్రలు విద్యార్థులకు దోహదపడతాయి

## -విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్



**కొడంగల్, నినాదం:** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరారు. మూడురోజులు జరిగిన విహారాయాత్రలో హైదరాబాదులోని సాలార్జంగ్ మ్యూజియం, జలవిహార్ ,వరంగల్లోని వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, భద్రకాళి ,రామప్ప, సమ్మక్క సారక్క దేవాలయాలు, జంపన్న వాగు, యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, తదితర ప్రదేశాల్లో పర్యటించారు. పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ విద్యార్థుల ఆయా ప్రదేశాల గొప్పతనం, పురాతన కట్టడాలు చూపిస్తూ వాటివివరాలు, కళానైపుణ్యాలు,వంటి విషయాలు విద్యార్థుల కు వివరించారు. ఇలాంటి విహార యాత్రలు విద్యార్థుల కు ఎంతో దోహదపడతాయనీ ఆయన అన్నారు. విజ్ఞాన విహారయాత్రల ద్వారా వివిధ ప్రదేశాలను తిలకించడం వలన విద్యార్థులు ఎంతో విజ్ఞానం, ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థులు తమ అనుభూతిని వ్యక్తం చేశారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సంతోష ,పాఠశాల వ్యవస్థాపకులు లక్ష్మి వెంకటయ్య లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 20 (నినాదం న్యూస్):** హైదరాబాద్ లోని శిల్పారామంలో నేషనల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ మేళ ముగింపు సందర్భంగా మరియు సంక్రాంతి ఉత్సవాలు ముగింపు వేడుకలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మంచిర్యాల జిల్లా నస్పూర్ కి చెందిన శ్రీ శార్వాణి కూచిపూడి నృత్యాలయం విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. నృత్యాలయం నిర్వాహకులు డాక్టర్. భార్గవి ప్రేమ్ గారి శిక్షణలో 20 మంది విద్యా ర్థులు రెండు గంటల పాటు చేసిన నృత్యం వందలాది మందిని అల రించారు. ప్రదర్శన అనంతరం చిన్నారులకు సర్టిఫికెట్లు అందచేశారు.

## ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి, జనవరి20(నినాదం):** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమ వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆరు ట్రేడ్‌లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి(అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతం గా పూర్తి చేయాలని, జనవరి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. ఆరుట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభం చవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. చివరి దశలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ





**చింతపల్లి జనవరి 20(నినాదం న్యూస్)** సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారీ ఐలయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం సిపిఎం రాష్ట్ర మహా సభ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం నాల్గవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరగనున్నట్లు తెలిపారు . ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్,మండల కార్యదర్శి పుడుగుండ్ల రాములు, మండల కమిటీ సభ్యులు పోలే యాదయ్య,అమృతాచారి, ఎండి సర్దార్,పెద్దయ్య,ఎల్లంకి సైదులు, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఆర్టిజన్లకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నెరవేర్చాలి

**ఒకే శాఖలో రెండు సర్వీసు రూల్సా - బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**





**పెద్దపల్లి,జనవరి20(నినాదం):** ఒకే శాఖ ఉద్యోగులకు వేరువేరుగా సర్వీసు రూల్సు పెట్టి, ఆర్టిజన్లకు అన్యా యం చేయడం ఏమిటని పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఎస్ఈ కార్యాలయం వద్ద సోమవారం ఆర్టిజన్లు చేపట్టిన దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ తదితర కీలకమైన విభాగాల్లో విద్యుత్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఆర్టిజన్లను ప్రభుత్వం ధగా చేస్తోందని మండిపడ్డారు. రెండు సర్వీస్ రూల్స్ పెట్టి విద్యుత్ ఉద్యోగులకు ఒక తీరుగా, ఆర్టిజన్లకు మరొక తీరుగా వేతనాలు చెల్లించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. పర్మనెంటు ఉద్యోగులకు సౌకర్యాలు, హక్కులు, ప్రమోషన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తున్నారనన్న ఆయన ఆర్టిజన్స్ విషయంలో ఆ రూల్సు ఎందుకు పాటించడం లేదని ప్రశ్నించారు. ఆర్టిజన్లను విద్యుత్ ఉద్యోగుల రూల్సులో చేర్చి కన్వర్షన్ చేయాలని గుజ్జుల డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆర్టిజన్స్ అందరినీ కన్వర్షన్ చేసి వారి విద్య అర్హతకు అనుగుణంగా ఉద్యో గాలు కల్పిస్తామని చేసిన వాగ్దానాన్ని నిలుపుకో వాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరించ కుండా దాటవేసే ధోరణి ప్రదర్శించడం సరైనది కాదని, ఇప్పటికైనా ఆర్టిజన్స్ జేఏసీ నాయ కత్వంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని గుజ్జుల డిమాండ్ చేశారు. ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమానికి అండగా ఉంటామని గుజ్జుల స్పష్టం చేశారు. ఈ దీక్షలో టివిఏసి జాక్ చైర్మన్ మల్లారి కిషన్ రెడ్డి,కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్లు దుర్గం విశ్వనాథ్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లయ్య, కో కన్వీనర్లు రఘు, సందీప్, కొశాధి కారి దేవేందర్, రవి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, శరత్, రాజబాబు, సుమన్, నరసన్న, రాజేందర్, శేఖర్, యూసుఫ్, శ్రీకాంత్, నరేష్, కుమార్, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

## మాస్టిన్ కుల హక్కుల కోసం పోరాటం

- **వెనుకబడిన కులాలను ప్రభుత్వం గుర్తించాలి**
- **కుల ధ్రువీకరణ ఆర్డిఓ ద్వారా కాదు తాసిల్దార్ ద్వారా మంజూరు చేయాలి**
- **మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నర్సయ్య డిమాండ్**



**కోదాడ, జనవరి 20 (నినాదం న్యూస్):** మాస్టిన్ కుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నామని వెనుకబడిన మా కులాన్ని ప్రభుత్వం గుర్తించి అన్ని హక్కులను కల్పించాలని మాస్టిన్ కుల రాష్ట్ర అధ్యక్షులు నాగిళ్ల నరసయ్య డిమాండ్ చేశారు. ఇటికల మధు అధ్యక్షతన మంగళవారం కోదాడ పట్టణంలోని సాలార్జంగ్ పేటలో కోదాడ మండల మాస్టిన్ కుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వెనుకబడిన మా కులం హక్కులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమని, కనీసం కుల ధ్రువీకరణ పత్రం కూడా మండల కేంద్రంలోని తాసిల్దార్ ద్వారా కాకుండా ఆర్డిఓ ద్వారా ఇవ్వడం సమంజసం కాదని అన్నారు. గత కొంతకాలంగా హక్కుల కోసం పోరాడుతున్నామని అదే ధోరణిని ప్రదర్శించేందుకు పూర్తిస్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీల ఏర్పాటు ముగిసిన అనంతరం ఈనెల 25వ తారీఖున కరీంనగర్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నామని ఈ బహిరంగ సభ ద్వారా మా సత్తా ఏంటో చాటి చెప్తామన్నారు. మండల కమిటీలో స్థానం లేనివారు రాష్ట్ర కమిటీ లో తప్పనిసరిగా స్థానం కల్పిస్తామని, ప్రతి కుల బంధువులు బహిరంగ సభకు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. అనంతరం నూతనంగా ఏర్పాటైన మండల కమిటీ అధ్యక్షులు నాగెళ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు దర్శనం వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగిళ్ల దానేలు, ప్రధాన కార్యదర్శి ఇటికాల అబ్రాహాము, కార్యదర్శి సులేమాన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇటుకల నాగరాజు, నాగిల్లి గోపి, నాగిల్లి చిరంజీవి, ఇటుకల రవి, రాముడు, ఎంకన్న, చిన్నోడు, తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప ఆశీస్సులు నినాదం పత్రిక పై ఎల్లప్పుడూ ఉండాలి...

**హరిహర పుత్ర అయ్యప్ప ట్రస్ట్ దేవాలయ చైర్మన్ కొండపల్లి వాసు**



**కోదాడ/అనంతగిరి, జనవరి 20 (నినాదం న్యూస్):** ప్రజల మన్ననలు పొందుతున్న నినాదం దినపత్రిక పై అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ఆకాంక్షించారు. నినాదం పత్రిక 2025 నూతన క్యాలెండర్ ను ట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వాసు మాట్లాడుతూ... నినాదం పత్రిక ,ఆలయ అభివృద్ధిలో భాగంగా నిత్యం వార్తలను ప్రచురిస్తూ తోడ్పాటును అందిస్తుందన్నారు. భవిష్యత్తులో పత్రిక మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పందిరి వీరయ్య, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను ఉన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయం....

**హరిహరపుత్ర అయ్యప్ప ట్రస్టు దేవాలయ చైర్మన్ కొండపల్లి వాసు**



**కోదాడ/అనంతగిరి, జనవరి 20 (నినాదం న్యూస్):** కోదాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అనంతగిరి మండల వాసి సీనియర్ జర్నలిస్ట్ కొలిచలం నరేష్ ఎన్నిక కావడం నిజంగా అభినందనీయమని అనంతగిరి హరిహరపుత్ర అయ్యప్ప ట్రస్ట్ దేవాలయ చైర్మన్ కొండపల్లి వాసు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం కొలిచలం నరేష్ ను ట్రస్ట్ సభ్యులతో కలిసి సన్మానించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పందిరి వీరయ్య, కక్కిరేణి ప్రభాకర్, గాదం శ్రీను ఉన్నారు.

## మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి

- ఉపాధి హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12వేలు ఇవ్వాలి
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి
- వృద్ధులు వికలాంగులు వితంతువులకు పెంచిన పెన్షన్లు ఇవ్వాలి
- సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా



**వైరా జనవరి 20 (నినాదం న్యూస్):** మున్సిపాలిటీల్లోని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నింటినీ పేదలందరికీ అందించాలని డిమాండ్ చేస్తూ వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు వందలమంది పేద ప్రజలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీలోని పేదలకు వర్తింపజేయాలని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపాలిటీ వార్డుల వారీగా సభలు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పెన్షన్లు అమలు చేయాలని, మహిళలకు 2500 రూపాయల పథకం తోపాటు రాష్ట్ర ప్రభుత్వ హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం అమలు చేయకపోవడంతో రెక్కల కష్టం మీద బతికే పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాల మహిళలు ఉపాధి లేక ఇతర గ్రామాలకు రోజు వారిగా కూలి పనులకు వెళ్తున్నారని, పేద మహిళలను ప్రభుత్వం ఆదుకోకపోతే ఎలా అని ప్రశ్నిం చారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించకపోతే వైరా మున్సిపాలిటీలో ఉన్న నాలుగు వేల పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం జరుగు తుందని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మున్సిపాలిటీలోని పేదలందరికీ వర్తింప చేయాలని కోరారు. లేనిపక్షంలో పేదలను సమీకరించి భారీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, మేరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుం బరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, పారుపల్లి కృష్ణారావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మ నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, మల్లెం పాటి రామారావు, వాసిరెడ్డి విద్యా సాగర్ రావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, యనమద్ది రామకృష్ణ, చిత్తారు నాగరాజు, మల్లెంపాటి ప్రసాదరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటీ, అమరనేని కృష్ణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షుల నరసింహ చారి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చావా కళావతి, ఎస్.డి పాషా, దేవుళ్ళ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థలో దాడులపై ప్రభుత్వం

# కఠినంగా వ్యవహరించాలే

### నిరసనలో డీటీఎఫ్ జిల్లా నాయకులు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యావ్యవస్థలో జరిగే దాడులపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి రమణారెడ్డి, ఏ తిరుపతి అన్నారు. రంగారెడ్డి జిల్లా జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుపై జరిగిన దాడికి నిరసనగా రాష్ట్రంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలు ఐక్య సంఘటనగా ఏర్పడి దాడి దోషులను శిక్షించాలని డిమాండ్‌తో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సమాజంలో శాస్త్రీయ దృక్పథాన్ని నెలకొల్పుతూ సమాజానికి విలువలు పాదుకొల్పే విద్యావ్యవస్థలో భాగమైన విద్యాసంస్థలలో ఇలాంటి దాడులు జరగడం శోచనీయం అని పేర్కొన్నారు. ఇలాంటి దాడులు ఏ రూపంలో నైనా ఎక్కడనైనా జరిగితే ప్రభుత్వాలు వెంటనే స్పందించి దోషులను శిక్షించాలని, లేనిపక్షంలో సమాజంలో విలువల ధ్వంసం వేగవంతమై సమాజాన్ని అంధకారంలోకి తీసుకెళు తుందని పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం దాడికి పాల్పడిన దోషులను అరెస్టు చేసి శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.





**మహాముత్తారం మండలంలో...**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై జరిగిన దాడిని మహాముత్తారం మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తీవ్రంగా ఖండిం చారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యా యుల పట్ల అనుసరించిన వైఖరికి నిరసిస్తూ సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమ యంలో మండల పరిధిలోని అన్ని పాఠశా లలల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టినట్లు డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు జాటోత్ రామ్ సింగ్ తెలిపారు.

**ములుగుపల్లిలో...**

జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ, రంగారెడ్డి జిల్లాలో చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు మీధ జరిగిన భౌతిక దాడిపై నిరసన వ్యక్తం చేస్తూ దోషులను రాజ్యాంగ పరంగా శిక్షించి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుచు మహాముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాల ఉపాద్యాయ బృందం నల్ల బ్యాడ్జీల తో నిరసన వ్యక్తం చేశారు. పవిత్ర మైన ఉపాద్యాయ వృత్తి లో వున్న వారి మీధ దాడులకు దిగడం సిగ్గు చేటు అని దోషులు ఎంతటి వారు అయిన కఠినంగా శిక్షించాలని మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ములుగు పల్లి ప్రధానోపాధ్యా యులు పాశం సంజీవరెడ్డి అన్నారు. ఆవాజ్ దో ఆమ్ ఏక్ హై అంటూ నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమము లో ఉపాద్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అనిల్ నాయక్ సకరం నాయక్, కామిడి సతీష్ రెడ్డి చంద్రకళ, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, సి.ఆర్.పి బాబురెడ్డిలు పాల్గొన్నారు.



## నల్ల బ్యాడ్జిలతో ఉపాధ్యాయుల నిరసన



**చింతపల్లి, జనవరి 20 (నినాదం న్యూస్)** తుక్కుగూడలో ఉపాధ్యాయుడి పై దాడికి నిరసనగా మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సోమవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టి ఎస్ యు టి ఎఫ్ నల్గొండ జిల్లా కార్యదర్శి కాషిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. టి ఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై అమానుషంగా దాడి జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీ ఎస్ యు టి ఎఫ్ మండల వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం, సీనియర్ నాయకులు కృష్ణయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వాణికుమారి, భాగ్యలక్ష్మీ, శ్రీలత, పద్మ, హేమ, సువర్ణ, సుమలత, అన్నపూర్ణ, శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.